# రోడ్డు ఆక్రమణను అడ్డుకోండి సారూ!

### పొదిలి ఆర్ అండ్ బి అధికారికే ఫిర్యాదు

**పొదిలి, పెన్ పవర్ జూలై 30**

పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డు లో గల తోడ్లమడుగు వద్ద ఒక వ్యక్తి రోడ్డు ఆక్రమించుకొని రేకుల షెడ్డు నిర్మించారని, ఇందువల్ల అక్కడి భూములు కోతకు గురి అవుతున్నాయని దాసరి రవిచంద్ర అనే వ్యక్తి మంగళవారం నాడు పొదిలి ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు ప్రభుత్వ రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్న సదరు వ్యక్తి అక్కడి పొలాలకు వెళ్లే దారిని కూడా కబ్జా చేశాడని, ఆ భూమి కూడా తనదేనంటూ దౌర్జన్యం చేస్తున్నాడని రవిచంద్ర ఆర్ అండ్ బి ఇంజనీర్ కు అందజేసిన తరువాయి 4లో..



పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



# పారిశుధ్య కార్మికులతో జరిపిన చర్చలు సఫలం

దీక్ష విరమించి విధులలో చేరిన పారిశుధ్య కార్మికులు.
వేతన బకాయిల చెల్లింపుకు పంచాయితీ కార్యదర్శి ఇచ్చిన హామీ తో సంతృప్తి వ్యక్తం చేసిన పారిశుధ్య కార్మికులు.
చెత్తకుప్పల తొలగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.
పెన్ పవర్ వరుస కథనాలకు విశేష స్పందన.

PRESS పెన్ పవర్ ఎఫెక్ట్ AP&TS

**కొమరోలు పెన్ పవర్ జూలై 30**

కొమరోలు పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు పంచాయతీ కార్యదర్శి కి మంగళవారం మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీనితో పారిశుధ్య కార్మికులు దీక్ష విరమించి విధులలో చేరారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో టెండర్ల పై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు టర్న్ కాక్ లకు ఎలక్ట్రిషన్ కు దాదాపు 20 నెలల వేతన బకాయిలు నిలిచిపోవడంతో పాటు స్వచ్ఛభారత్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న మరో 9 మందికి గత 30 మాసాలుగా వేతన బకాయిలు నిలిచిపోయాయని వాటిని చెల్లించాలని కోరుతూ ఈ నెల రెండో తేదీ నుంచి విడతల వారీగా పారిశుద్ధ కార్మికులు నిరసన దీక్షలు చేపట్టారు దీనితో పట్టణంలో పారిశుధ్య లోపం ఏర్పడింది చెత్తాచెదారం ఎక్కడికక్కడ కుప్పతిప్పలుగా దిబ్బలుగా నిలిచిపోయింది దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఆందోళనకు గురవుతూ వచ్చారు. పట్టణంలో తరువాయి 4లో..

# పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు

**నాగులప్పలపాడు, పెన్ పవర్ జూలై 30**

నిరు పేదల ఇళ్ల నిర్మాణాలకు 4లక్షలు నిధులు కేటాయించటం పట్ల హర్షనియమని నాగులప్పలపాడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తెల్ల మనోజ్ కుమార్ అన్నారు.సీ.ఎం చంద్రబాబు నిర్ణయంతో పేదలకు శాశ్వత గృహం పూర్తవుతుంది.గ్రామీణ ప్రాంత పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలాలు అందిస్తామనే నిర్ణయం చారిత్రాత్మకం పేదల పక్షపాతి, మనసున్న నేత అని నిరూపించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాగులుప్పలపాడు: పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దమనసు చేసుకొని ఒక్కొక్కఇంటి నిర్మాణానికి 4లక్షల రూపాయలు నిధులు కేటాయుంచటంతో పాటుగా, ఇల్లు లేని నిరుపేదలకు 3సెంట్లు ఇళ్ల స్థలాన్ని ప్రకటించటంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నాగులుప్పలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్ తెలియజేశారు. మంగళవారం అమ్మనబ్రోలు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేదల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉన్న చిత్తశుద్ధి మరో మారు రుజువైందన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు కేటాయిస్తామని అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు కేటాయించడంతోపాటు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 4 లక్షలురూపాయల నిధులను అంది స్తామని సోమవారం రాష్ట్రగృహ నిర్మాణమంత్రితో పాటుగా ఆశాఖ ముఖ్యఅధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారువంద రోజులు లక్ష్యంగా 1,25,000 ఇళ్ల నిర్మాణంతో పాటుగా ఏడాదిలో షుమారు 8.25 లక్షల పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నెరవేర్చటం ప్రభుత్వ లక్ష్యమని ఆ లక్ష్యం నెరవేర్చటం కోసం చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం తరువాయి 4లో..



### విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే

# కఠిన చర్యలు

### చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య
### వేటపాలెం, పందిళ్లపల్లి పి హెచ్ సి లని
### ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**వేటపాలెం, జూలై 30,పెన్ పవర్**

విధుల నిర్వహణలో అలసత్వం వహించినా, ప్రజ లకు వైద్య సేవలు సక్రమంగా అందించకపోయినా, కఠిన చ ర్యలు తప్పవని, చీరాల ఎమ్మె ల్యే మద్దులూరి మాల కొండ య్య హెచ్చరించారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేట పాలెం, పందిళ్ల పల్లి పీహెచ్సి లని,ఎమ్మెల్యే కొండయ్య ఆక స్మికంగా తనిఖీ చేశారు. హాస్ప టలల్లో మందుల వివరాలు, ఎంతమంది స్టాఫ్ అని అడిగి తెలుసుకుని, హాస్పిటల్స్ లోని సౌకర్యాలని, ల్యాబ్, పేషెంట్ ల వార్డులలో వసతులు, ఆపరేష న్ థియేటర్, వ్యాక్సిన్ రూమ్సలని, తరువాయి 4లో..



### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా

# వ్యవహరించండి

### ఎస్సై సైదు బాబు

**పెన్ పవర్ పామూరు జూలై 30**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పామూరు ఎస్ఐ. సైదు బాబు ప్రజలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఓటిపి మోసాలతో పాటు, మీరు బంపర్ డ్రా గెలుచుకున్నారని, బహుమతులు గెలుచుకున్నారని కోన్ బనేగా కరోడ్పతి లో 25 లక్షలు గెలుచుకున్నారని సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో వస్తున్న మెసేజ్లను చూసి మోసపోవద్దని విజ్ఞప్తి ఎస్ఐ. సైదుబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పెట్టుబడుల తరువాయి 4లో..



# కందుకూరుకు త్వరలో కృష్ణాజలాలు



### 350 కోట్లతో ప్రత్యేకకాలువ కోసం ప్రణాళిక
### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు
### 11సీట్లు మిగిలినా జగన్ కు ఇంకా సిగ్గురాలేదు
### మోపాడు సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
### టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనసత్కారం

**కందుకూరు పెన్ పవర్, జూలై 30**

కందుకూరు నియోజకవర్గ చరిత్రలో బంపర్ మెజారిటీతో విజయం సాధించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు కందుకూరు మండలం మోపాడు గ్రామస్తులు మంగళవారం ఆత్మీయ సన్మానం చేశారు. గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామంలోని సాయిబాబా ఆలయం నుంచి రామాలయం వరకు తొలుత ర్యాలీ నిర్వహించి, అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యేను సన్మానించారు. చివరిగా శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్ట్ తూర్పు కాలువ నుంచి, ప్రత్యేక కాలువ ద్వారా కందుకూరు నియోజకవర్గానికి కృష్ణా జలాలను తీసుకువచ్చేలా దాదాపు 350 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారవుతున్నాయి. కనిగిరి, కందుకూరు, కొండపి నియోజకవర్గాలకు మేలు చేసే ఈ ప్రతిపాదన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ లకు వివరించగా, వారు స్పష్టమైన హామీ ఇచ్చారు. త్వరలో సర్వే కూడా జరగబోతుంది అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.

రాష్ట్రం, ప్రజల గురించి టిడిపి ఇంతలా ఆలోచిస్తుంటే, వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇంకా తన వెకిలి బుద్ధితోనే ప్రవర్తిస్తున్నారు. ఇద్దరు వైసిపి కార్యకర్తల గొడవ కారణంగా హత్య జరిగితే, దాన్ని టిడిపి మీదకు నెట్టివేసేందుకు జగన్ కుట్రచేశారు. దొంగే... దొంగా దొంగా అన్నట్లుగా, ఢిల్లీలో ధర్నా చేయటం తరువాయి 4లో..

పెన్ పవర్


మూడవ పేజీ తరువాయి

## రోడ్డు ఆక్రమణను అడ్డుకోండి సారూ!

వినతి పత్రంలో తెలియజేశారు రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ విషయంపై స్పందించి అక్రమంగా రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోని, అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డు ను తొలగించాలని ఆర్ అండ్ బి ఇంజనీర్ కు రవిచంద్ర కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులతో జరిపిన చర్చలు సఫలం

రెండు పర్యాయాలు నీటి సరఫరా కూడా నిలిచిపోయింది. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను, అలాగే పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పెన్ పవర్ దినపత్రికలో గత నెల రోజులుగా వరుస కథనాలు వెలువడ్డాయి. అందుకు



స్పందించిన అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపారు .అందులో భాగంగా మంగళవారం కొమరోలు ఈఓఆర్డి మరియు కొమరోలు పంచాయితీకి పూర్తి అదనపు బాధ్యతలు గల ఇన్చార్జి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆదం షఫీ గ్రామపంచాయతీ ,సర్పంచ్ దండు శశికళ సూచనల మేరకు మంగళవారం ఉదయం టెండర్లపై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బందితో పాటు స్వచ్ఛభారత్ పారిశుధ్య కార్మికులు, సిపిఎం నాయకురాలు అంజమ్మ తో గ్రామపంచాయతీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఆ సందర్భంగా టెండర్లపై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించవలసిన వేతన బకాయిలలో మరో విడతగా ఏడు మాసాలకు సంబంధించిన వేతన బకాయిలు వెంటనే చెల్లిస్తామని, మిగిలిన వేతన బకాయిలను ఇంటి, పన్ను నీటి పన్ను వసూలు చేసి చెల్లిస్తామని పంచాయతీ కార్యదర్శి ఆదం షఫీ తెలిపారు. అలాగే స్వచ్ఛభారత్ కార్మికులకు మొదటి విడతగా 10 మాసాలకు సంబంధించిన వేతన బకాయిలు వారి బ్యాంకు అకౌంట్ల లో జమ చేశామని మిగిలిన బకాయిలను కూడ ఆగస్టు చివరి నాటికి చెల్లిస్తామని తెలియజేస్తూ హామీ ఇచ్చారు. ఇక పారిశుధ్య కార్మికులు కూడా ఒక మెట్టు దిగి సంతృప్తి వ్యక్తం చేశారు .దీనితో చర్చలు సఫలమై పారిశుద్ధ కార్మికులు విధులలో చేరేందుకు అంగీకరించారు .వెంటనే ట్రాక్టర్లు, రిక్షాలు, చెత్త సేకరణ వాహనంతో పట్టణంలో తిరిగి చెత్తకుప్పలను ఎత్తివేశారు. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుస కథనాలు ప్రచురించి తమ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన పెన్ పవర్ దిన పత్రికకు పారిశుధ్య కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

# పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు

పనిచేస్తుందని మరోమారు రుజువు చేసుకున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన మేరకు ఈపాటికి అవ్వతాతల పింఛన్ 4వేల రూపాయలు పెంచడం వారి కుటుంబాల్లో ఆనందాన్ని వెల్లివిరుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అవినీతిని ప్రజలకు తెలియజేయడంతో పాటుగా రాష్ట్ర రాజధానిగా అమరావతినిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం నుంచి 15 వేల కోట్ల నిధులను సాధించడంతోపాటు పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీలను కూడా తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న. సి.ఎం. కి రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎంత పట్టుదల ఉందో అర్థం అవుతుందన్నారు గత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించారని, వేలకోట్ల రూపాయలు దోపిడీ చేశారని, 1,80,000 రూపాయల ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి గతంలో కేటాయించిన సకాలంలో నిధులు అందించలేదని ఇసుక, ఇనుము , సిమెంట్,ధరలు అధికమై, బేస్మెంట్ నిర్మాణంకు కూడా ఆ నిధులు సరిపోలేదన్నారు. దీంతో గృహ నిర్మాణ పథకం కుదేలైందన్నారు గత వైసీపీ ప్రభుత్వ హయాంలోఇసుక , ఇనుము , సిమెంట్,ధరలు పెరగటంతో ఇల్లు నిర్మించుకోవడం ప్రస్తుతం కష్టతరంగా మారిందన్నారు.దానిని దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల నిధులు కేటాయించటం ద్వారా సొంత ఇంటి కల పూర్తి గా నెరవేరుతుందని ఆనందం వ్యక్తం చేశారు.దీనితోపాటుగా మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధానినీ పూర్తిగా సర్వనాశనం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారని ఆయన దుయ్య పట్టారు.పేదల సంక్షేమం కొరకు తెలుగుదేశం పార్టీ మరియు జనసేన, బి జె పి,కూటమి పార్టీలతో పాటు 50 రోజులు పాలనలోనే సి.ఎం.తన మార్కు రాజకీయాన్ని చవిచూపటం జరిగిందన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన శరవేగంగా మొదలుకానున్నాయని దీని ద్వారా రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం పురోభివృద్ధి సాధించి తీరుతుందని పూర్తి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పక్కా గృహ నిర్మాణ పథకాన్ని జగనన్న ఊర్ల పేరుతో నత్తనడకను చేయటంతో పాటు అనర్హులకు గృహాలు మంజూరు చేయటం ఆ పథకం అబాసుపాలైందన్నారు. 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించి మంచి పని చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చిత్తశుద్ధితో వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని దానికి నిదర్శనమే పక్కా గృహ నిర్మాణ పథకానికి ఒక్కొక్క ఇంటి నిర్మాణం కొరకు 4లక్షల రూపాయలు నిధులు కేటాయించడంతోపాటుగా ఇల్లు లేని పేదలందరికీ మూడు సెంట్లు స్థలాలు అందించి ఇల్లు నిర్మించాలని సంకల్పించడం దేశ రాజకీయాల్లోనే సరికొత్త ఆలోచన చేసిన చంద్రబాబు నాయుడు పరిపాలనకు అద్దం పడుతుందని ఇటువంటి అభివృద్ధి సంక్షేమ పనులు చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఏరికోరి ఎన్నుకోవడంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ఈసందర్భంగా తెలియజేశారు పేదల సొంత ఇంటి కల సాకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారానే సాధ్యమని ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో గ్రామాలలో సొంతఇల్లు నిర్మించుకోవాలని సంకల్పం ఉన్న పేదవారి సంతోషానికి అవధులు లేవన్నారు. వీరితోపాటు ఇళ్ల స్థలం లేని పేదలకు సంపూర్ణంగా ఇల్లు నిర్మించుకునేందుకు మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇస్తామని తెలియజెప్పటం చారిత్రాత్మక నిర్ణయం అని ఆ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కోశాధికారి మెట్టు. సుబ్బయ్యనాయుడు, సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ కిషోర్ బాబు, గద్దె త్యాగరాజు, అమ్మనబ్రోలు బూత్ ఇంచార్జ్ సిరిమల్ల. ఏలీయా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి




పేరుతో ప్రముఖ కంపెనీల పేర్లను అడ్డం పెట్టుకొని మోసం చేస్తున్నారని టెలిగ్రామ్ చానల్స్ లో పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కన్నా అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని ఆశ చూపిస్తూ వారిని మోసం ఇస్తున్నారని హెచ్చరించారు. అలానే అపరిచిత యాప్ లింక్ లు, ఆధార్ అప్డేట్ వంటి మోసాలు జరుగుతున్నాయన్నారు.కాబట్టి ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలానే ఉద్యోగాలు ఇప్పిస్తామని జరుగుతున్న మోసాలను దృష్టిలో ఉంచుకొని ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు సమస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎస్ఐ. సైదు బాబు ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే మీరు పోగొట్టుకున్న నగదును కోల్పోకుండా ఆన్లైన్లో నిలుపుదల చేసి తిరిగి నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఎస్ఐ . సైదుబాబు వెల్లడించారు.

# విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు







హాస్పిటల్ లో వసతులను తనిఖీ చేశారు. తనిఖీ అనంత రం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మాట్లాడుతూ, బెడ్ల కొరత లేకుండా, హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, విధు లకు సకాలంలో వచ్చి, ప్రజలకు అందుబాటులో ఉండాలని వై ద్యులు, వైద్య సిబ్బందిని ఆదే శించారు. రికార్డు బుక్ పరిశీలిం చి, ఎక్స్పైరీ డేట్ మందులను ప్రజలకు ఇవ్వరాదని ఆదేశిం చారు. అలాగే ఇటీవల కాలం లో డాక్టర్ పై జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకొని, ఇలాంటి సంఘటనలు పునరా వృతమైతే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించా రు. పందిళ్ల పల్లి పీహెచ్ సి కి, నూతన భవన నిర్మాణానికై, కలెక్టర్ కు సిఫారసు చేస్తాన న్నారు. ఎమ్మెల్యే తోపాటు, వేటపాలెం ఎంపీడీవో శర్మ, బొగ్గుల పార్థసారథి, టిడి పి, బిజెపి, జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# కందుకూరుకు త్వరలో కృష్ణాజలాలు



























సిగ్గుచేటు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు అని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పక్కాఇళ్ల నిర్మాణానికి 4 లక్షలు మంజూరు చేయడం, అలాగే గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రకటించడం సంతోషం అని అన్నారు.

మొదటినుంచి మోపాడు గ్రామం తెలుగుదేశం పార్టీని ఆదరిస్తోంది. ఈమధ్య ఎన్నికల్లో 274 ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండలం టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, పార్టీ నాయకులు తోకల నరసింహం, తోకల వీరేష్, వీరయ్య, నాగినేని సురేష్, బొడపాటి నరసింహారావు, తన్నీరు ఏడుకొండలు, బొడపాటి నారాయణ, ఇంకా పలువురు నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం గుంటుపల్లి తులసి కుమారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసినారు. జనసేన పార్టీ నాయకులు: కారుమూరు ఆంజనేయస్, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలుకు సురేంద్ర, విష్ణు మొలకల చంద్రమోహన్, ఆరుమాళ్ళ సుజిత్, ధర్మారావు, బాలాజీ, శ్రీనివాసరావు, రామారావు , ఫ్రూట్స్ కొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి అనిత

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

జిల్లా ఎస్పీ లు ఆపై స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత . జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్ని జిల్లాలోని శాంతిభద్రతల సమస్యల గురించి వివరించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి జూలై 30 న మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హోమ్ శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు గంజాయి, %ఆర్పొఐం% కేసులు, సైబర్ నేరాలు, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తీసుకోవలసిన చర్యల తదితర అంశాల జిల్లా ఎస్పీ లు, ఆపై స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. గంజాయి అక్రమరవాణా, విక్రయాలు, వినియోగాన్ని కట్టడి చెయ్యడానికి పోలీస్ శాఖ ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, ఫార్వర్డ్ లింకేజ్, బ్యాక్ వార్డ్ లింకేజ్ ను ఛేదించి ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడానికి ఎటువంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకోవాల్సిన అవసరం వుంది, మహిళలు, చిన్నారుల పట్ల జరిగే నేరాలను కట్టడి చెయ్యడానికి ఎటువంటి విధివిధానాలను అవలంబించాలి, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు ఏవిధంగా అవగాహన కల్పించాలి, సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయి పోగొట్టుకున్న బాధితుల సొమ్ము ఏవిధంగా రికవరీ చెయ్యాలి, 24 గంటలు ప్రజలకోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తీసుకోవలసిన చర్యల గురించి హోమ్ మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమరవాణా, విక్రయం, వినియోగాలను కట్టడి చెయ్యడానికి ప్లాన్ అఫ్ యాక్షన్ ను సిద్ధం చేశామన్నారు. దానికి అనుగుణంగా గతంలో నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచామన్నారు. గంజాయి సేవించే వారు నిర్మానుష్య ప్రదేశాలను ఆవాసాలుగా చేసుకొనే అవకాశం ఉంటుంది కనుక, అటువంటి ప్రదేశాలలో పోలీస్ సిబ్బందితో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆకతాయిల ఆగడాల నుండి మహిళలకు,



విద్యార్థులకు రక్షణ కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారన్నారు. గతంలో జరిగిన మహిళా సంబంధిత కేసులలో, పోక్సో కేసులలో విచారణ వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలను వేగవంతంగా ఛేదించేందుకు సాంకేతిక పరిజ్ఞానంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులు, సిబ్బందితో త్వరలోనే పటిష్టమైన సైబర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే ఇంటూరిను కలిసిన యువకులు






**కందుకూరు పెన్ పవర్, జూలై 30**

కందుకూరు పట్టణానికి చెందిన పెద్దసంఖ్యలో యువకులు మంగళవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్, గతంలో విశాలంగా ఉండి, ఆటలు ఆడుకోవడానికి చాలా సౌకర్యంగా ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనాలు నిర్మించడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వల్ల గ్రౌండ్ విస్తీర్ణం బాగా తగ్గిందని, ఆ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని ఆటలాడుకోవడానికి తగిన వసతి కల్పించాలని యువకులంతా ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలేజీ ప్రిన్సిపల్ తో మాట్లాడి, యువతకు సౌకర్యంగా ఉండేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## స్కూల్ బస్ డ్రైవర్లు క్లీనర్స్‌వేతనాలు పెంచాలి



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 30**

స్కూల్ బస్సు డ్రైవర్స్ కిక్లీనర్స్ కు వెంటనే వేతనాలు పెంచాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం నాదు దిగిద్దలూరు ఏరియా ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గిద్దలూరు లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం తమ్మినేని పిచ్చి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. స్కూల్ బస్సు డ్రైవర్స్ కిక్లీనర్స్ కు వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు .కేంద్ర ‘ రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల మీద అనుసరిస్తున్న విధానాలు రవాణా కార్మికుల జీవన పరిస్థితులను తారుమారు చేస్తున్న పరిస్థితి మనం చూస్తున్నామన్నారు రెండో ప్రక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతాయి విద్యా వైద్యం ఖర్చులు భారం పెరుగుతుందని. ఇతర సర్వీస్ సేవా రంగాల ఖర్చులు కుటుంబంలో భారీగా పెరుగుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు వస్తున్న వేతనాల ఏ మాత్రం సరిపోవుట లేదని. మరింత మెరుగైన వేతనాలు ఇవ్వాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇటీవల 2023 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు రవాణా కార్మికుల మీద మరింత శిక్షలు వేసే ప్రమాదం కనబడతా ఉందని ఈ మూడు క్రిమినల్ చట్టాలను వెంటనే సవరణ చేయాలని లేదా అమలు తక్షణం ఆపాలన్నారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రవాణా కార్మికులకి అనుకూలమైన పద్ధతిలో లేదని కార్పొరేట్ కు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ ఉందనేది స్పష్టంగా కనపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ బస్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ గిద్దలూరు ఏరియా యూనియన్ ఏర్పాటు చేసుకొని రిజిస్ట్రేషన్ నెంబర్ తీసుకొని జనరల్ బాడి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి ఆవులయ్య పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు



**దొనకొండ, పెన్ పవర్ జూలై 30**

దొనకొండ మండలంలోని నాలుగు విత్తనాల షాపులను రోజు జిల్లా అంతర్గత తనిఖీ అధికారి ఎర్రగొండ పాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి కే నీరజ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తన, పురుగు మందుల మరియు ఎరువుల చట్టాలకు లోబడి వ్యాపారం చేసుకోవాలని అతిక్రమిస్తే సంభందిత లైసెన్స్ లను రద్దు చేయుటకు సిఫార్స్ చేస్తామని హెచ్చరించారు. రైతుల అవసరాన్ని ఆసరా గా చేసుకొని విత్తనాలని అధిక రేట్లకి అమ్మ రాదని, రైతు కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకెట్ కి రైతులు అడిగిన, అడగకపోయినా రశీదు తప్పకుండ ఇవ్వాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ లని, బీల్లు పుస్తకాలని, కంపెనీల అనుమతి పత్రాలని తనిఖీ చేశారు.గోడౌన్ లో ఉన్న విత్తనాల ప్యాకెట్లకి, స్టాక్ బుక్ లో ఉన్న వివరాలని సరి చూశారు. నకిలీ విత్తనాల అమ్మినట్లు తెలితే అటువంటి డీలర్ల లైసెన్సులను రద్దు చేయడానికి సిఫారసు చేస్తామని తెలియజేశారు. రైతులు కూడా తక్కువ ధర కి వస్తున్నాయని గ్రామాల్లో రాత్రివేలల్లో జీపులలో వస్తూఅమ్మే వాళ్ల దగ్గర కొనకూడదని తెలిపారు. లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ల నుంచి మాత్రమే కొనాలని తెలిపారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది విన్నీ బాబు, రవితేజ ఉన్నారు.

## డాక్టర్ రంగారావును పరామర్శించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 30**

గిద్దలూరు– ఒంగోలు జాతీయ రహదారి పై ఇటీవలరోడ్డు ప్రమాదానికి గురై కర్నూలు లోని మెడికేర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ బివి రంగారావు ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం కర్నూల్ వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని ధైర్యాన్ని చెప్పారు'డాక్టర్ సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, చేరెడ్డి జయరామి రెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, మహానంది యాదవ్, మండ్ల శేఖర్, దేశబోయిన వెంకట రాజు తదితరులు పరామర్శించారు.

## డ్రగ్స్ ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి

### మన కుటుంబాన్ని మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి బాధ్యత

### న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ వాదులు

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 30**

ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'నల్సా మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులు ' డ్రగ్స్ ముప్పు నిర్మూలన స్కీమ్ ప్రకారం గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ సాయి చైతన్య డిగ్రీ కాలేజ్ లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది మోడి. పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం మనకు లభించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోకుండా సక్రమ మార్గంలో పయనించి బంగారు భవిష్యత్తును ఏర్పరచుకోవాలని హితవు పలికారు. మంచిని మాత్రమే గ్రహించి చెడు జోలికి పోకూడదని తెలిపారు.సంఘ వ్యతిరేక శక్తులు మానవ అక్రమ రవాణాకు ' వారి స్వార్థం కోసం పాల్పడుతున్నారని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మసలుకోవాలని తెలియజేశారు.ప్రతి మనిషి పరిది కి లోబడి ప్రవర్తించాలన్నారు.న్యాయ సేవాధికార సంస్థ చట్టం, ఉచిత న్యాయ సేవ నిర్బంధ ఉచిత విద్య, మొదలగు చట్టాలను గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో న్యాయవాది ఎంఏ. రైడర్ బాబు మాట్లాడుతూ ఈ మానవ అక్రమ రవాణా ' డ్రగ్స్ ముప్పు ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని తెలిపారు. ఒకసారి పోలీస్ రికార్డుల్లో పేరు ఎక్కితే భవిష్యత్తు కష్టంగా మారుతుందని అన్నారు. ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు.మనిషి ఆలోచన శక్తిని ' శరీరంపై పట్టును పోగొట్టి మనిషిని పిచ్చివాడిగా మారేట్టు చేస్తాయని,



కావున వీటి నుండి మన కుటుంబాన్ని ' మన సమాజమును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ కరస్పాండెంట్ జి. రంగస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎంతో జాగరుకతతో మసలుకోవాలన్నారు. చదువుపై దృష్టి సారించి మంచి క్రమశిక్షణతో బంగారు భవిష్యత్తును ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతినగర్, గుడ్లూరు ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలల తనిఖీ

### సంతృప్తి వ్యక్తం చేసిన ఎంఈఓ-2 గోవర్ధన్







**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 30**

మండలం పరిధిలో ఉన్న శాంతినగర్ మరియు గుడ్లూరు(మెయిన్) ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలను మండల విద్య అధికారి-2 గోవర్ధన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాలలలో గల పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. సిలబస్ మరియు వర్క్ బుక్స్ కంప్లీట్ చేసి ఉన్నాయని, విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన తీరును పరీక్షించి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మిడ్ డే మీల్స్ ను రుచి చూసి స్వయంగా ఎంఈఓ నే విద్యార్థులకు వడ్డించారు. మిడ్ డే మీల్స్ లో విద్యార్థులకు పులిహోర, దొండకాయ పచ్చడి, గ్రుడ్డు, చిక్కి, ఆహారం రుచిగా, శుభ్రంగా వండడం జరిగిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలతో కూడిన స్వచ్ఛమైన ఆహారాన్ని రుచిగా ఇదేవిధముగా ప్రతిరోజు తయారు చేయాలని ఎంఈఓ-2 గోవర్ధన్ ప్రధానోపాధ్యాయులుకు, వంటవారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీ.ఆర్.పీ లు, కుకింగ్ ఏజెన్సీ వ్యక్తులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం అలవర్చుకోవాలన్న దర్శి ఎస్ఐ సుమన్

**దర్శి, పెన్ పవర్ జులై 30**

దర్శి మండలం పోతకమూరు హై స్కూల్ నందు పరిటాల సురేష్ వేర్పాటు చేసిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో దర్శి ఎస్ఐ సుమన్ పాల్గొని స్కూల్ ఆవరణలో మొక్కలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మొక్కలను,పెంచడం అలవాటుగా చేసుకోవాలి అని అన్నారు.ప్రకృతి రక్షించడం మన మందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమము లో, టీచర్స్ సురేష్,సీతయ్య,బోట్ల కోటేశ్వరరావు,సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు.





## గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులు పంపిణీ..

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

సముద్ర తీరంలో ఎంతోమంది ప్రమాదవశాస్తూ మునిగిపోతూ మరణించే వారిని కూడా కాపాడి వారికి పునర్జన్మను ఇస్తున్న గజ ఈతగాళ్లను మనం ఎంతైనా అభినందించాలని, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువమంది బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించడానికి అనేకమంది భక్తులు యాత్రికులు శని ఆదివారాలు వచ్చాయంటే సూర్యలంక బీచ్ కళకళలాడుతూ ఉంటుంది. సరదాగా కుటుంబ సభ్యులతో హాయిగా



ఆహ్లాదకరంగా గడపడానికి బీచ్ కి అనేకమంది సందర్శిస్తూ ఉంటారు.. అయితే ప్రస్తుతం కాలంలో సూర్యలంక సముద్ర తీరంలో కొంతమంది యువకులు సముద్రంలో కొట్టుకుపోయి మరణించిన విషయం చాలా బాధాకరమని ఇటువంటి ప్రమాదలు జరగకుండా సూర్యలంక బీచ్ లో గజ ఈతగాళ్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేశారు.. సూర్యలంక బీచ్ లో వేలాదిమంది వస్తుంటారు. అయితే గజ ఈతగాళ్లను గుర్తుపట్టేందుకు వారికి సిమ్మింగ్ డ్రస్సులను అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ సూర్యలంక తీరంలో 20 మంది గజ ఈతగాళ్లకు స్విమ్మింగ్ డ్రస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: సముద్ర తీరంలో గజ ఈతగాళ్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వారి ప్రాణాలను తెగించి ఎదుటివారి ప్రాణాలను కాపాడుతున్న వారిని ముందుగా అభినందించారు.. తీరంలో అనేకమంది యాత్రికులు వస్తుంటారు వారిలో ప్రముఖంగా కనిపించడానికి సిమ్మర్లకు ప్రత్యేకమైన దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా పోలీస్ వారి సూచనను పాటిస్తూ, ఆహ్లాదకరంగా ఆనందంగా గడిపి వారి వారి గృహాలకు క్షేమంగా చేరాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, పొట్నూరి బాలకృష్ణ, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, పులిగడ్డ శ్యాంప్రసాద్, కర్పూరపు శ్రీనివాసరావు, వేదాంత దెవలపర్స్ సోమశేఖర్, మెరైన్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పట్టణ సమాగ్రాభివృద్దే లక్ష్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి

## పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్లు పంపిణీ...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 30**

పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల సమగ్రాభివృద్దే లక్ష్యంగా అభివృద్ధికి పాటుపడతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలిసారిగా ఎక్స్ అఫీసియో సభ్యుడి హోదాలో మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రత్తిపాటికి ఘన స్వాగత్వం లభించింది. మున్సిపల్ చైర్మన్ రఫాని, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. శాలువలు కప్పి గౌరవించారు. ముందుగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ తాను పార్టీలకు అతీతంగా వ్యవహరించానని, టీడీపీ కౌన్సిలర్ల వార్డులోనూ అభివృద్ధి పనులు నిరాటంకంగా నిర్వహించానని వివరించారు. ప్రత్తిపాటి పుల్లారావు సారధ్యంలో చిలకలూరిపేట మున్సిపాలిటీ మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అన్ని విధాలుగా సహకరిస్తామని వెల్లడించారు.

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కన్నా ముందుంలో చిలకలూరిపేట మున్సిపాలిటి...

175 నియోజకవర్గాల మున్సిపాలిటీల్లో కన్నా చిలకలూరిపేట అభివృద్ధి పథంలో ముందంజలో నిలపటానికి కృషి చేద్దామని ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు నిచ్చారు. గతంలో తాను చేపట్టిన కొన్ని అభివృద్ధి పనులు వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయాయని వాటిని పూర్తి చేస్తే రాష్ట్రంలో మొదటి 10 మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ ఒకటిగా నిలుస్తుందన్నారు. తాగునీటి సమస్య అమృత్ పథకం అమలు చేసి శాశ్వతంగా ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల చిలకలూరిపేట చెరువులు డెడ్ స్టోరేజికి చేరినప్పుడు ఆ శాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి చెరువులకు నీరు రప్పించామని వెల్లడించారు. ఔట్ సోర్సింగ్‌లో టీడీపీ కి చెందిన కొంతమంది ఉద్యోగులు చేరారని, వారు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, పని చేయకపోయినా తగు చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కమిషనర్‌కు సూచించారు.

**వైసీపీ వార్డుల పట్ల వివక్ష ఉండదు..:** వైసీపీ కౌన్సిలర్లు గెలిచిన వార్డుల్లో అభివృద్ధి విషయంలో వివక్ష చూపనని, అన్ని వార్డుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. ఇందుకు తగ్గట్లు ఆయా వార్డుల కౌన్సిలర్లు కూడా సహకరించాలని సూచించారు. అనంతరం పరిశుధ్య కార్మికులకు టీడీపీ కౌన్సిలర్ కనుమర్లపూడి లక్ష్మీ తిరుమల భర్త రమేష్ సొంత ఖర్చులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.మున్సిపల్ చైర్మన్ రఫానీ,మున్సిపల్ కమిషనర్ టిడిపి కౌన్సిలర్లు చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు జర్కిన్ హెల్మెట్ మాస్క్ అందజేశారు.



# నేడు రామధూత ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా కందుకూరు, కావలి ఎమ్మెల్యేలు**




**గుడ్లూరు, పెన్ పవర్, జులై 31**

మండలం పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై చేవూరు వద్ద వెలసిఉన్న శ్రీ రామధూత స్వామి ఆశ్రమము నందు అనాధపిల్లల పాటశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ మరియు ఆడియో విజువల్ క్లాసులను కందుకూరు, కావలి ఎమ్మెల్యేలు నేడు అనగా బుధవారం ప్రారంభిచెదరని ఆశ్రమ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. తొలుత కంప్యూటర్ ల్యాబ్ ను కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, ఆడియో అండ్ విజువల్ క్లాసెస్ ను కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య వెంకట కృష్ణారెడ్డి ప్రారంభిస్తామని వారు తెలిపారు. నేటి ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమగునన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మర్రిపూడి వైద్యాధికారి వీరబాబు**



**పొదిలి, పెన్ పవర్ జూలై 30**

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మర్రిపూడి ప్రభుత్వ వైద్యాధికారి వీరబాబు చెప్పారు మంగళవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని హరిజనవాడలో సీజనల్ వ్యాధులపై ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి వీరబాబు మాట్లాడుతూ ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా, డయేరియా అలాంటి వ్యాధులు ప్రగులుతున్నందున ప్రజలు వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు దగ్గు, జలుబు, జ్వరాలు లాంటివి ఉన్నట్లయితే అటువంటివారు తమ వద్దకు వచ్చి చికిత్సలు తీసుకోవాలని వైద్యాధికారి వీరబాబు సూచించారు అలాగే ఆయన హరిజనవాడలోని ఇంటింటికి వెళ్లి సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుణ్యవతి, గురజాల రజిత, కె సిపోరా, రమణ శైలజ, రత్తమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాకి నూతనంగా వచ్చిన ఎస్పీ గారిని అభినందించిన దళిత సంఘాల నేతలు



పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30:

అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక.మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాల మహానాడు బాపట్ల జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్ దళిత నాయకులు తురిమెళ్ళఅమ్మేశ్వరరావు గొర్రె ముచ్చు వందనం గొర్రె ముచ్చు కుమార్ జిల్లా ఎస్పీ గారిని దుశ్శాలతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన కంచర్ల

**కావలి పెన్ పవర్ జూలై 30**

కావలి పట్టణ బిజెపి రైతు నాయకుడు కంచర్ల మురళి మంగళవారం రేణిగుంట విమానాశ్రయం నందు విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరిని రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించారు. అనంతరం కొద్దిసేపు వారితో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల మురళి తో పాటు బిజెపి నాయకులు కూడా ఉన్నారు.



# ఇల్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలిన కుటుంబానికి అండగా నిలిచిన....అఖండ ఫౌండేషన్...

**కట్టుబట్టలతో రోడ్డుమీద నిలబడ్డ కుటుంబాన్ని చూస్తే.. మనస్సు చలించిపోతుంది..**

**ఆపదలో ఉన్న వారికి అఖండ ఫౌండేషన్ అన్నివేళలా అండగా ఉంటుంది..**


**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్...**



**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం గణపవరం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పశువుల కొట్టం గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. కుటుంబ గృహం కోల్పోయారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో సోమవారం రాత్రి కోమట్ల సైదాబ్ రెడ్డి గృహం పశువుల పాక గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. బాధితులు కట్టు బట్టలతో మిగలగా.. అఖండ ఫౌండేషన్ స్పందించి ఆపన్నహస్తాన్ని అందించారు. గణపవరం గ్రామానికి చెందిన కోమట్ల సైదాబ్ రెడ్డి,కి ఒక కూతురు ఆమె వివాహమై వేరేచోట ఉంటుంది.. సైదాబ్ రెడ్డి సోమవారం రాత్రి తన భార్యతో కలిసి నిద్రిస్తుండగా కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఒక్కసారి మంటలు వ్యాపించిగా, ఆ మంటల్లో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడం జరిగింది..పక్కనే ఉన్న పశువుల పాక గడ్డివాము పూర్తిగా దగ్ధమైపోయింది.. వెంటనే అప్రమత్తమై గ్రామస్తులు పశువులను బయటికి వదిలేసారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కానీ కుటుంబం మాత్రం కట్టు బట్టలతో రోడ్డు మీద నిలబడింది. ఈ అగ్నిప్రమాద వివరాలు తెలియగానే వెంటనే అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్.. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి తక్షణసాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, అలాగే కుంభానికి కావలసిన నిత్యవసర వస్తువులు బియ్యం కూరగాయలు మినీ గ్యాస్ సిలిండర్ స్టవ్, బట్టలు మొదలగున్నవి ఆఖండా ఫౌండేషన్ తరపున అందజేశారు. ఇవేకాక వేదంతా డెవలపర్స్ నుంచి సోమశేఖర్ 5000 రూపాయలు ఆర్థిక సమయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుత్నూ కట్టుబట్టలతో రోడ్డు మీద నిలబడ్డ కుటుంబానికి తన ఫౌండేషన్ ద్వారా 15000 రూపాయలు ఆర్థిక సాయం, అలాగే నిత్యవసర వస్తువులు, వేదాంత డెవలపర్స్ నుంచి కొంత ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. గణపవరం గ్రామంలో ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని అన్నారు. అనంతరం ఫౌండేషన్ సభ్యుడు చేజర్ల సతీష్ మాట్లాడుత్నూ అగ్ని ప్రమాదం జరగడం ఒక కుటుంబం కట్టు బట్టలతో రోడ్డు మీద నిలబడటం చాలా బాధాకరమనిఅన్నారు. ఆర్థికంగా ఆ కుటుంబం చిన్న బిన్నమైందని ఆ కుటుంబాన్ని మరికొన్ని సేవా సంస్థలు గుర్తించి సాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గం లో ఎవరికైనా ఆపద వస్తే అఖండ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, పొట్నూరి బాలకృష్ణ, గొర్ల ఆంజనేయులు, పులిగడ్డ శ్యాంప్రసాద్, కర్పూరపు శ్రీనివాసరావు, (వాసు) ఆట్ల హరిబాబు రెడ్డి, వేదాంత డెవలపర్స్ సోమశేఖర్, గణపవరం ఉపసర్పంచ్ అంకిరెడ్డి శ్రీ విద్యా రవికుమార్, విన్నకోట సురేష్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం




**కావలి పెన్ పవర్ జూలై 30**

కావలి పట్టణంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థుల కొరకు స్టూడెంట్ అకడమిక్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమమునకు సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్.ఆర్.మాల్యాద్రి అధ్యక్షత వహించి కళాశాల ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొని కళాశాల విద్యార్థుల కోసం తీసుకుంటున్న ప్రణాళికలను గూర్చి క్షుణ్ణంగా వివరించారు. అకడమిక్ అడ్వైజర్ మరియు మెంటర్ గా నూతనంగా నియమితులైన డాక్టర్. జె.కృష్ణ ప్రసాద్ బాబు స్టూడెంట్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభిస్తూ, విద్యార్థులకు కేవలం సిలబస్ ను బోధించడమే కాకుండా వారికి వారాంతపు పరీక్షలు, సెమినార్స్ నిర్వహించడం, వ్యాసరచన పోటీలు మొదలగు అంశాలలో శిక్షణను అందించి పోటీలను నిర్వహించడం మరియు ప్రత్యేక ప్రణాళిక ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణను అందించడమే కాకుండా సందేశాత్మక చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజపరచడం లాంటి కార్యక్రమాలు చేపట్టి తద్వారా విద్యార్థులను సమగ్రమైన జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.దీనికి విద్యార్థులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు. చివరిగా సెల్ఫ్ ఫైనాన్స్ డిప్యూటీ డైరెక్టర్ టి. వి. రమణ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



# నవత ట్రాన్స్పోర్ట్

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 30**

పట్టణంలోని మంగళవారం నవత ట్రాన్స్పోర్ట్ ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు లకు సంబందించిన బిల్లులను పరిశీలించి ఏ ఏ డీలర్స్ కి గత నెల రోజులనుండి వచ్చిన సరుకును తనిఖీ చేయడం జరిగింది. రైతులు విత్తనాలు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులను ఇవ్వాలని చెప్పడము జరిగింది. అలాగే ఈ రోజు పి డి సి సి బ్యాంక్ వారికీ మండలం లోని కౌలు రైతుల జాభితాను ఇచ్చి వారికీ క్రాప్ లోన్స్ ఇచ్చేలా చూడాలని బ్యాంకు మేనేజర్ గారికి మండల వ్యవసాయ అధికారి తెలియజేయడము జరిగింది.



# సభ్యత్వ నమోదు ఆగస్టు 5 వరకు పొడిగింపు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 30**



జనసేన పార్టీ అధ్యాయకత్వం నిర్ణయం మేర ఆగస్టు 5వ తేదీ వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పొడిగించబడిందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనూరాధ మంగళవారం తెలిపారు.భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం జన సైనికులు వీర మహిళలు సమాజంలో మార్పు కోసం,సరికొత్త రాజకీయ వ్యవస్థ కోసం గత పది రోజులుగా జరుగుతున్న క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 10 లక్షల పైగా నమోదు జరిగినట్లు ఆమె పేర్కొన్నారు.జూలై 28వ తేదీతో గడువు ముగిసినప్పటికీ ఆగస్టు 5 వరకు పార్టీ అధిష్టానం గడువు పొడిగించిందన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత మహాయజ్ఞంలో జన సైనికుల సంక్షేమమే ధ్యేయంగా చేపడుతున్న క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఆమె కోరారు.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికరాదాయం, నాణ్యమైన దిగుబడి

**పొలంబడి శిక్షణ మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి**


**గిద్దలూరు పెన్ పవర్ జూలై 30**

తక్కువ పెట్టుబడి తో నాణ్యమైన ఎక్కువ దిగుబడి తీయాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం లోని సంజీవరావు పేట గ్రామం లోమంగళవారం మండల వ్యవసాయాధికారి గిద్దలూరు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కంది పంటలో "జి ఏపీ పొలంబడి శిక్షణ" కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం తక్కువ పెట్టుబడి తో ఎక్కువ నికరాదాయం, నాణ్యమైన దిగుబడి పొందుట.సహజ సిద్ద వనరులు తో సాగుచేయుట,భూసార పరీక్షలు బట్టి ఎరువులు వాడుట,విత్తన శుద్ధి తో చీడపీడలు నివారించుట, అంతర పంటల ద్వారా మిత్రపురుగులను వృద్ధి చేయుట, రసాయనిక పురుగు మందులు వాడకాన్నితగ్గించాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమం లో మొదటి రైతులకు భూసార పరీక్షలు కు మట్టి నమూనాలు ఏవిధంగా తీయాలి, విత్తన శుద్ధి ' విత్తనాలు మొలక శాతం ఏవిధంగా కట్టాలో చూపించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు రవి, శ్రీకాంత్, రవిచంద్రుడు 'రైతులు పాల్గొన్నారు.





## స్వామివారికి ప్రత్యేక పూజలు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

101 కొబ్బరికాయలు పాత బస్టాండ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీ వారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా మొక్కు తీర్చుకున్నారు. మంగళవారంఉదయం శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గిడుగు సోమయ్య, వక్కల గడ్డ శ్రీనివాసరావు, కొలను మోహన్,శ్రీకాంత్, రమణ బాబు,బాబు నాగేంద్ర, నారాయణమూర్తి, కిషోర్ చౌదరి, పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి. శ్రీనివాసరావు,అర్చకులు విఖసనమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అందరూ చేయూత ఇవ్వాలి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 30**

ఆపదలో ఉన్నవారికి అందరూ చేయూతనివ్వాలని బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి ఎస్ నారాయణ బట్టు అన్నారు. సోమవారం రాత్రి గణపవరంలోనే చిన్న పులుగువారిపాలెంలోజరిగిన కోమట్ల సైదాబ్ రెడ్డి కుటుంబానికి అగ్నిప్రమాదస్తులకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు టార్పాలిన్ పట్టాను తాత్కాలిక గుడారానికి, వంట సామాగ్రి, దుస్తులు, కొంత నగదు ఇచ్చినారు. ఈ సందర్భంగా కర్లపాలెం మండలం డిప్యూటీ తాసిల్దార్ ఎస్ కె సలీమా మాట్లాడుతూ అగ్ని బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకురాటం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ చైర్మన్ ఈ పోలీసు రావు, బాపట్ల రెడ్ క్రాస్ ప్రతినిధులు రమణబాబు, శ్రీనివాసరావు, రాయుడు, కర్లపాలెం ఆర్ ఐ శ్రీనివాసరావు , వీఆర్వోతదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన గుంటగాని

**దళితుల భూములను కబ్జా చేస్తే సహించేది లేదని**

**పెన్ పవర్ పామూరు జులై 30**

దళితుల దళితుల భూములను కబ్జా చేస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీసంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు అన్నారు. మంగళవారం మాన్యం జిల్లాలోని సీతానగరం మండలంలో దళిత వర్గానికి చెందిన బి షర్మిల భూ సమస్య మీద సీతానగరం తహసిల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది . ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ ఓ దళిత మహిళ 2005వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ భూమి కొనుక్కొని భూమి ఆధీనంలో ఉంటే ఆ భూమిని గత ప్రభుత్వంలోని భూకబ్జాదారులు ఆ భూమిని కబ్జా చేస్తే అధికారులు ఏం చేస్తున్నారని బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ బాధిత మహిళకి సంఘం అండగా ఉంటామని న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని ఆయన అన్నారు. తాసిల్దార్ బాధిత మహిళకు త్వరలో న్యాయం చేస్తామని సానుకూలంగా స్పందించారు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోఎస్టీ రాష్ట్ర వర్కింగ్ లోకసాని రవికుమార్ సంఘ విశాఖపట్టణం జిల్లా అధ్యక్షుడు రమేష్ , ప్రకాశం నెల్లూరు జిల్లా యూత్ అధ్యక్షులు గుంట గాని రామారావు , జగన్నాథ్ మల్లికార్జున , గొట్టేటి కిరణ్ , కనిగిరి సంఘం యూత్ అధ్యక్షులు సంతోష్ మరియు బొబ్బిలి దళిత నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సమావేశంలో ప్రజా సమస్యలే ఎజెండా....

**పారిశుధ్యం, పైపుల లీకులు, రోడ్ల ఆక్రమణలు, కుక్కల స్వైర విహారంపై ఫిర్యాదులు..**

**ప్రభుత్వాసుపత్రిలో మూడు గంటలు వేచిఉన్నా వైద్య సేవలు అందలేదు...**

**గత పాలన లో మంచినీటి చెరువులను నింపుటకు ఖర్చు 45 లక్షలు ఏమిటి ప్రస్తుతం ఖర్చు 35 లక్షలు ఏమిటి 10 లక్షలు వ్యత్యాసమా..?**

**వెంటనే ఆ బిల్లులు నిలుపుదల చేసి విజిలెన్స్ విచారణ జరిపించండి..టీడీపి కౌన్సిలర్ పాముల పాటి శివకుమారి డిమాండ్..**







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 30**

రోడ్ల ఆక్రమణలు, పారిశుధ్యం, తాగునీటి పైపుల లీకులు, వీధి కుక్కల స్వైర విహారం, ఇలా మున్సిపల్ సమావేశం లో కౌన్సిలర్ల ఫిర్యాదులతో దద్దరిల్లింది. మంగళవారం మున్సిపల్ అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన నిర్వహించారు. ఎజెండా చదవడటం పూర్తి కాగానే వైసీపీకి చెందిన కౌన్సిలర్ వడితే కోట్యా నాయక్ లేచి విమర్శలు ఎక్కుపెట్టారు. తనకు బీపీ పెరిగి వైద్యం చేయించుకుందామని పట్టణంలోని 100 పడకల ప్రభుత్వాసుపత్రికి వెళితే మూడు గంటల పాటు వేచి ఉన్నా పట్టించుకొనే నాధుడు లేకుండా పోయారని వాపోయారు. వార్డు కౌన్సిలర్ అయిన తనకే ఇలా ఉంటే సామాన్యులకు వైద్యసేవలు అందుతున్నాయా అని ప్రశ్నించారు. కోట్లాది రూపాయాలు వెచ్చించి నిర్మించి, 50 మంది వైద్యులు, సిబ్బంది ఉన్న ఆసుపత్రిలో వైద్య సేవల మాట అలా ఉంచి, కనీసం సమాధానం చెప్పే నాధుడే కరువయ్యారని మండి పడ్డారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వార్డు పరిధిలో ప్రైవేటు వ్యక్తులు స్థలం దానం చేసినా, ప్రభుత్వ భవనాలు నిర్మించటం లేదని, పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోయాయని కనీసం నడవాలన్న ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా తాము చేసిన అభివృద్ధిని సూచించే శిలాఫలకాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. పారిశుధ్యం, ప్రజా సమస్యలు ఇతర విషయాల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పందిస్తున్న తీరు బేష్ అంటూ కితాబు ఇచ్చారు. ఇందుకు చైర్మన్ రఫాని సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ వచ్చే మున్సిపల్ సమావేశానికి హాజరయ్యేలా చూడాలని కమిషనర్‌కు సూచించారు. శిలాఫలాకాల ఏర్పాటు వచ్చే సమావేశం నాటికి తేలుస్తానని హామీ ఇచ్చారు. 10 వ వార్డు కౌన్సిలర్ మౌలాలి మాట్లాడుతూ గతంలో అభివృద్ధి లేక వారు ఓడిపొయ్యారు....అభివృద్ధి చేస్తారని పుల్లారావు ని గెలిపించారు.... పట్టణంలో ఆక్రమణలు తొలగించ రా...!? కుక్కల బెడద కు పరిష్కారం చూపరా!? ట్యాప్ ఇన్స్పెక్టర్ ను పర్మనెంట్ వ్యక్తిని నియమించరా అని ప్రశ్నల వర్షం కురించారు. టీడీపి కౌన్సిలర్ పాములపాటి శివకుమరి మాట్లాడుతూ ఏడాదికి ఎన్ని సార్లు మంచినీటి చెరువులకు నీళ్లు పెట్టటం జరుగుతుందని అధికారులను అడిగారు . ఏడాదికి 6 సార్లు చెరువులకు నీటితో నింపటం జరుగుతుందని అధికారులు సమాధానం ఇవ్వడంతో శివకుమారి మాట్లాడుతూ మరి గత పాలకులు మంచినీటి చెరువులను నింపుటకు ప్రతిసారి 40,45 లక్షల రూపాయలు బిల్లులు పెట్టుకొనే వారని నేడు 35 లక్షల లోపు పెట్టటం జరిగిందని. నాడు నేడు 10 లక్షలు వ్యత్యాసం కనిపిస్తుంది. గతంలో పెట్టిన బిల్లులు ఇంకా చెల్లించలేదు కాబట్టి వాటిని చెల్లించకుండా నిలుపుదల చేసి విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ మురుగు గణపవరం రహదారిని ముంచేత్తుందని, ఇటీవలే ఒక వ్యక్తి రోడ్డు దాటుతూ ప్రమాదానికి గురయ్యాడని పేర్కొన్నారు. తాము సొంత నిధులు వెచ్చించి కాల్వలు బాగుచేసుకున్నా, తిరిగి పరిస్థితి అలాగే ఉంటుందని వెల్లడించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు.గాంధీపేట తదితర చోట్ల లీకుల సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రధాన్యత అంశాల వారిగా సమస్యల పరిష్కారానికి కృషి... సీహెచ్ గోవిందరావు, కమిషనర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పలు అంశాలను ప్రాధాన్యత కల్పిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు వెల్లడించారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, దోమల నియంత్రణ ఇలా అంశాల వారికి వచ్చే సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు, ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చే సమస్యలు స్వీకరించి పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.

## దర్శి నగర పంచాయతీ యొక్క చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా,,గొట్టిపాటి లక్ష్మి





**దర్శి, పెన్ పవర్ జూలై 30**

దర్శి మెయిన్ బజార్ నందు గల ఆంజనేయ స్వామి గుడి లో పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి వారి ఆశీసులు తీసుకున్న దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ డా,,గొట్టిపాటి లక్ష్మి డా,,కడియాల లలిత్ సాగర్ తదుపరి దర్శి నగర పంచాయతీ యొక్క చెత్త సేకరణ వెహికల్ ని డాక్టర్ లక్ష్మి తో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రారంభోత్సవం చేసారు. డా. లక్ష్మీమాట్లాడుతూ దర్శిని సుందరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని డాక్టర్ లక్ష్మీ స్పష్టం చేశారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దర్శి అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుకు దర్శి ప్రజలకు నేను జవాబిదారిగా ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ముఖ్యంగా దర్శి పట్టణ గ్రామాల ప్రజలకు తాగునీరు అందించడం, పారిశుద్ధ్యన్ని మెరుగుపరచడం, ట్రైన్లు రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ముందుకు వెళదామన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, టిడిపి - జనసేన - బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాయితీ వైద్య సేవల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య



**చీరాల, జూలై 30,పెన్ పవర్**

తాడివలస శంకర్ 8వ వర్ధంతి సందర్భంగా, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివల స దేవరాజు ఆధ్వర్యంలో, తాడి వలస బ్రదర్స్ పర్యవేక్షణ లో, పేద ప్రజలకు షుగర్, బిపి కి సంబంధించిన వైద్య సేవలను, అతి తక్కువ ధరకి, రాయితీ పై అందజేస్తున్న కార్యక్రమానికి సంబంధించిన, వాల్ పోస్టర్ ని, చీరాల శాసనసభ్యులుఎం.ఎం. కొండయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, చీరాల నియోజ కవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను, అతి తక్కువ ఖర్చు లో అందించే విధంగా, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్లు, ఉచిత వైద్య శిబిరాలు అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో, ప్రతి శనివారం షుగర్ కి సంబంధించిన, నెల రోజుల మందులు, ఓపి కేవలం 399 రూపాయలు, బీపీకి సం బంధించిన నెల రోజులు మం దులు, ఓపి తో కలిపి, కేవలం 199 రూపాయలు మాత్రమే నన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షల్లో 30శాతం రాయితీ, ఇతర నెలవారీ మందుల మీద 20శాతం రాయితీ తో పాటు, ప్రముఖ షుగర్, బీపీ, జ్వరాల స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ వైద్య సలహాలు, సూచనలు అందిస్తారని, వివరాలకు 9000 808 198 ,789 789 0737 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో టిడిపి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనా ర్ధన్, బుర్ల వెంకట రావు, రత్న బాబు, వీరయ్య మాస్టర్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని గుర్తుతెలియని సాధువు మృతి

**బెస్తవారిపేట, పెన్ పవర్ జూలై 30:**

రోడ్డు దాటుతున్న ఓ గుర్తు తెలియని సాధువు ను బొలెరో వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి సంఘటన బేస్తవారిపేట జంక్షన్ ఫ్లై ఓవర్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. బేస్తవారిపేట పోలీసులు తెలిపిన వివరాల మేరకు పులివెందుల నుండి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వెళ్తున్న పచ్చి మిరపకాయల్లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డు అడ్డంగా దాటుతున్న వ్యక్తి ఆ వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ఆ వ్యక్తి మృతి చెందాడు. బెస్తవారిపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు. మృతి చెందిన సాధువు గుంటూరు చెందిన వ్యక్తిగా కొందరు చెబుతుండగా చీరాల కు చెందిన వ్యక్తిగా మరికొందరు చెబుతున్నారు. మృతుని దగ్గర ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పోలీసులు సామాజిక మాధ్యమాల ద్వారా అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించినట్లు బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## ఎరువుల దుకాణాల దారులు సక్రమంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

**వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నీరజ**



**పొదిలి, పెన్ పవర్ జూలై 30**

ఎరువుల దుకాణాల దారులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సక్రమంగా తమ వ్యాపారాలను నిర్వహించుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నీరజ చెప్పారు మంగళవారం నాడు ఆమె పొదిలి పట్టణంలోని పలు ఫెర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా ఆయా షాపుల్లో ఎరువులు విత్తనాల స్టాకులను, అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు కాగా వివిధ షాపుల్లో ఉన్న రెండు లక్షల 91 వేల విత్తనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో, సహాయ సంచాలకులు నీరజ ఆయా విత్తనాల విక్రయాలను నిలుపుదల చేశారు అందుకు సంబంధించిన సరైన పత్రాలు చూపించి విత్తనాల విక్రయాలు జరుపుకోవాలని దుకాణదారులను ఏ డి ఏ నీరజ ఆదేశించారు ప్రభుత్వా నియమ నిబంధనలను అతిక్రమించి ఎరువుల దుకాణాలు నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఏడిఏ నీరజా హెచ్చరించారు ఎరువుల దుకాణాల తనిఖీల్లో ఏ డి ఏ నీరజ తో పాటు మండల వ్యవసాయ అధికారి ఎస్ జైనులాబ్దిన్ కూడా పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఏర్పాటు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కుమార్తె సంహిత రెడ్డి



**కావలి పెన్ పవర్ జులై 30**

కావలి పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న 100 అడుగుల జాతీయ పతాకము మరియు సెల్ఫీ పాయింట్ వాటర్ ఫ్లో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కుమార్తె సంహిత రెడ్డి డిజైన్ చేశారు అనంతరం మంగళవారం అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం స0హిత రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెరగాలని తన తండ్రి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. జాతీయ పతాకం, సెల్ఫీ పాయింట్, వాటర్ ఫ్లో సంబంధించిన పూర్తి డిజైన్ కూడా తనే చేయడం విశేషం. ఈ జాతీయ పతాకము మరియు సెల్ఫీ పాయింట్ ఆగస్టు 14 తేదీ లోపల దీని ప్రారంభించాలని పనులు వేగవంతం చేస్తున్నారు. కావలి పట్టణానికే ఇది ఒక తలమాణికమని నెటిజెన్లు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ నాయకులు గుత్తికొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజక పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 30**

జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లను తనిఖీల్లో చేస్తున్న పల్నాడు జిల్లా ఎస్పీ.మంగళవారం నాడు చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని చిలకలూరిపేట టౌన్, చిలకలూరి పేట రూరల్,నాదెండ్ల, యడ్లపాడు పోలీస్ స్టేషన్లను సందర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు. ఆయా స్టేషనల పరిధిలో స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళా ఫిర్యాది దారులకు వెయిటింగ్ రూమ్ వుండాలని, పెండింగ్ లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చెయ్యాలనీ సూచించారు. చిలకలూరిపేట పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలనీ,డ్రంకన్ డ్రైవ్ లు నిర్వహించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలనీ సూచించారు.హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 , సి ఆర్ పి సి తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా టీమ్స్ ఫామ్ చేసి అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్షన్ సమయంలో నమోదైన కేసులను సమీక్షించి వాటిలో అరెస్టులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హాస్టల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకై కృషి చేయాలని దానికి గాను ప్రత్యేక టీమ్స్ పెట్టి గంజాయి అమ్ముతున్న, తాగుతున్న వారిపై నిఘా పెట్టీ అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా రాత్రి మరియు పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీట్స్ కలిగినవారి కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

**చిలకలూరిపేట పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ టిట్కో గృహ సముదాయాలను సందర్శించిన ఎస్పీ ..**

టిట్కో గృహ సముదాయలలో ఉన్న ప్రజలతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి భద్రత కొరకు అలాగే అక్కడ ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలపాలు జరగకుండా ఉండుటకు ఒక పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసామని మీకు ఏమైనా సమస్యలు వుంటే ఔట్ పోస్ట్ లోని పోలీస్ వారికి తెలిచేయాలని చెప్పగా అక్కడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కావలి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

*గంగమ్మను ప్రార్థించిన కావలి శాసనసభ్యులు కావ్య*






**కావలి పెన్ పవర్ జులై 30**

కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలో మంగళవారం జరిగిన గంగమ్మ పొంగళ్ళ కార్యక్రమానికి కావలి కావలి శాసనసభ్యులు హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి గ్రామస్తులు సాదరంగా ఆహ్వానం పలికారు. గంగమ్ను ను దర్శించుకున్న ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గంగమ్మను కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీదగిరిధర్ ,పలగాటి శ్రీనివాసులురెడ్డి స్థానికులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ నందు వైభవంగా పేరెంట్ ట్వినింగ్ డ్రెస్ కాంపిటేషన్






**దర్శి, పెన్ పవర్ జూలై 30**

దర్శి అద్దంకి రోడ్ లో ఉన్నటువంటి నారాయణ హై స్కూల్ నందు పేరెంట్ ట్వినింగ్ డ్రెస్ కాంపిటీషన్స్ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు నారాయణ విద్యాసంస్థల తరపున నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల ఆలోచనలను అలవర్చు కొనే విధంగా ఉండాలని ఇలాంటి ఆక్టివిటీస్ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు, అనంతరం విద్యార్థులకాంపిటీషన్స్ లో పాల్గొన్న ప్రతి పేరెంట్స్ కి విద్యార్థిని, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ..

**-కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.**



**వేమూరు,(భట్టిప్రోలు) పెన్ పవర్ జూలై 30**

వేమూరు నియోజకవర్గం చావలి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాకా శివరామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి చదువుతున్న పిల్లలకు నోట్ పుస్తకాలు,పలకలు, ఇతర విద్యా సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ నందూరి కార్తీక్ మాట్లాడుతూ,కార్తీక్ ఫౌండేషన్ గ్రూప్ సభ్యుడు వాకా శివరామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పలకలు, పెన్నులు,పెన్సిల్స్, పంపిణీ చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి సహకారం అందించిన శివరామకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయురాలు కళ్యాణలక్ష్మి,కార్తీక్ ఫౌండేషన్ టీం సభ్యులు ఎస్. రవికుమార్,ఎం. చందు,ఎం మోహన్ సాయి,వి.పరమతేజా తదితరులు పాల్గొన్నారు.




## ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడితేనే తెగుళ్ల నివారణ సాధ్యం

*వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి*





**చీరాల, జూలై 30,పెన్ పవర్**

ముందస్తుజాగ్రత్తతో తగిన చర్య లు చేపట్టడం ద్వారా, తెగుళ్ల నివారణ సాధ్యపడుతుందని, వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. బాపట్ల వ్యవసా య కళాశాల దత్తత గ్రామమైన చీరాల మండలం, కావూరి వారి పాలెం పంచాయితీ పరిధిలో, బాపట్ల వ్యవసాయ కళాశాల వారు, వేరు శనగ పొలాలను పరిశీలించారు. రైతులకు పురు గు నివారణ, తెగుళ్ల నివారణ కు తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలకు సంబం ధించి, పలు సలహాలు, సూచన లు అందజేశారు. ప్రొఫెసర్ మ ధుమతి హాజరై, రైతుల సందే హాలను నివృత్తి చేసి, తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్య లను సవివరంగా తెలియజేశా రు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ కావూరి రమణారెడ్డి తోపాటు, ప్రొఫెసర్ మధుమతి, విద్యార్థి నులు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 30**

యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వారంలో నాలుగు రోజులు తప్పనిసరిగా ప్రతి విద్యార్థికీ ఉడికించిన కోడి గుడ్డు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలును పర్యవేక్షించాలని, అన్ని పాఠశాలల్లోనూ పరిశుభ్ర వాతావరణం కనిపించాలని డీఈవోను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు చదువు చెప్పే గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో ఎం. వెంకటేశ్వర్లు, తాహశీల్దార్ అస్రాపునీస్, ఎం.పీ.డి.ఓ వై. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఏ.వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల శ్రీ శ్రీ మోదకొండమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 30:**

అనకాపల్లి జిల్లా వడ్డాది మాడుగుల లో వెలసిన శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు యొక్క గురువు అయినా న్యాయవాది శ్రీనాథు ప్రసాద్ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తన సతీమణి జీకే వీధి జడ్పిటిసి కిముడు శివరత్నంలతో కలిసి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## సంఘ నూతన అధ్యక్షునికి అభినందనల వెల్లువ

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 30:**

అద్దేపల్లి భట్టిప్రోలు శ్రీ మార్కండేయ పద్మశాలి బహుత్తమ సేవా సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బట్టు మల్లికార్జునరావుకు గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో అతని ఆప్తులు మిత్రులు శ్రేయోభిలాషులు మంగళవారం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మల్లికార్జునరావు, ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని, నాయకునిగా ఎదగాలని వారు ఆశాభావం చేశారు. అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందర్రావు, తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, వేమూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జంగం శ్యాంసన్, భట్టిప్రోలు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్ పలువురు పద్మశాలి సంఘం నాయకులు, జనసేన పార్టీ నాయకులున్నారు.



## మణ్య సరిహద్దుల్లో "జనసేన టీ షర్ట్స్" హల్ చల్

**"పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా" టీ షర్ట్స్ వెనుక పవన్ కళ్యాణ్ బొమ్మ**

**సాలూరు పెన్ పవర్ జూలై 30**

మణ్య సరిహద్దు పాచిపెంటలో మంగళవారం జనసేన టీ షర్ట్స్ హల్ చల్ చేశాయి. గ్రామ శ్రీ నూకలమ్మ ముత్యాలమ్మ వారాలు నేపథ్యంలో జడ్డు శ్రీను, కలిశెట్టి శ్రీను, పత్తి వెంకటేష్ మండల జనసేన యువతకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలపై జనసేన టీ షర్ట్స్ తో జన సైనికులు మండలంలో మంగళవారం హల్ చల్ చేశారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com